RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక


తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి88 పేజీలు 04 గురువారం11 సెప్టెంబర్ 2025

# తెలుగువారిని సురక్షితంగా తీసుకొస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు.నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజల సమాచారాన్ని అధికారులు లోకేశ్‌కు వివరించారు. 4 ప్రాంతాల్లో సుమారు 190 మంది తెలుగు వారు చిక్కుకున్నట్లు తెలిపారు. గౌశాలలో 90 మంది, పశుపతి నగరంలో 55, బఫాల్‌లో 27, సిమిల్‌కోట్‌లో 12 మంది ఉన్నట్లు వెల్లడించారు. వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.



# ఆర్మీ చేతుల్లోకి నేపాల్..

మన సాక్షి గొంతుక డెస్క్ నేపాల్ పాలన ఆర్మీ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి 10:00 నుంచి లా అండ్ ఆర్డర్లో మార్పులు చేసి అధికారి గారికి ప్రకటన విడుదల చేసింది నేపాల్ ఆర్మీ.ప్రధానంగా యువత ఆందోళనలు నేపాల్ లో హింసాత్మకంగా మారడంతో ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో హై అలెర్ట్ ప్రకటించారు.



# చంద్రబాబుపై జగన్ ఘాటు వ్యాఖ్యలు..!

మన సాక్షి గొంతుక డెస్క్ వైఎస్ జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశారన్నారు. అది చేస్తాం.. ఇది చేస్తామని చెప్పి.. దోచుకో, దాచుకో, పంచుకో అన్న విధంగా పాలనను చేస్తున్నారన్నారు. యూరీయా కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ పాలన కాలంలో ఎప్పుడు కూడా ఇలాంటి సిట్యూవేషన్ ను చూడలేదన్నారు.చంద్రబాబు నాయుడు తన సొంత నియోజక వర్గంలో సైతం యూరీయాను సరఫరా చేయడంలో విఫలమయ్యాడని మండిపడ్డారు. ఏపీ ప్రజలకు ఏమో చేస్తామని ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి, ఇప్పుడేమో రైతుల్ని నట్టేటా ముంచారని చంద్రబాబు సర్కారుపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు.



# ఆశలు, ఆకాంక్షలకు చిహ్నాలుగా జైళ్లు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని జైళ్లు నిరాశకు కేంద్రాలుగా కాకుండా ఆశలు, ఆకాంక్షలకు చిహ్నాలుగా మారాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా, వాటిని మానవత్వంతో కూడిన సంస్కరణలకు వేదికలుగా తీర్చి దిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఖైదీలలో మార్పు తీసుకొచ్చేందుకు తెలంగాణ జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచాయని కొనియాడారు.



# కిషన్ రెడ్డికి రాజాసింగ్ సవాల్



మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాజాసింగ్ సవాల్ విసిరారు.నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయను. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే.. నేనూ చేస్తాను. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే ఇద్దరం కలిసి ఇండిపెండెంట్లుగా ఎన్నికలకు వెళ్దాం. అప్పుడు ఎవరు గెలుస్తారో తెలుస్తుంది. కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రంలో బీజేపీ నాశనమైంది. ప్రస్తుత అధ్యక్షుడు రామచందర్ రావు రబ్బర్ స్టాంప్‌గా మారారని రాజాసింగ్ ఆరోపించారు.గత మూడు ఎన్నికల్లోనూ నన్ను గోషామహల్ ప్రజలే నన్ను గెలిపించారు. బీజేపీ నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని సర్వనాశనం చేస్తున్నదెవరో మరోసారి చెప్తాను

# సాదాబైనామాల క్రమబద్ధీరణకు నోటిఫికేషన్ జారీ




మన సాక్షి గొంతుక డెస్క్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సుమారు 9 లక్షల మంది రైతులకు ఊరట లభించనుంది.భూభారతి చట్టం ప్రకారం క్రమబద్ధీకర ణకు రెవెన్యూశాఖ చర్యలు ప్రారంభించింది. 2020 ఆర్వోఆర్ చట్టంలో క్రమబద్ధీకరణకు సెక్షన్లు లేకపోవడంతో అప్పట్లో ఈ ప్రక్రియను న్యాయ స్థానం నిలిపివేసింది. దీంతో సాదాబైనామాల క్రమబద్ధీకరణ ప్రక్రియను చేపడతామంటూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలుమార్లు ప్రకటించారు. న్యాయస్థానంలో ఉన్న వివాద పరిష్కారానికి వారు పలు చర్యలు చేపట్టారు. దీంతో తాజాగా హైకోర్టు సాదాబైనామా రైతులకు 13-బీ ప్రొసీడింగ్స్ జారీ చేయడానికి అనుమతినిచ్చింది

# వీర చాకలి ఐలమ్మ వర్ధంతి:

### త్యాగం, ధైర్యం, స్ఫూర్తి యువత కోసం మార్గదర్శకం!



శంషాబాద్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక) తెలంగాణ రైతాంగ చరిత్రలో స్ఫూర్తిదాయక వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ సిదాంతి వద్ద ఘన స్మరణ సభ జరిగింది. మాజీ కౌన్సిలర్ కుమార్, రజక సంఘం నాయకులు, ప్రాంతీయ ప్రజాప్రతినిధులు పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళు లు అర్పించారు.స్మరణ సభలో నాయకులు అన్నారు.“చాకలి ఐలమ్మ అణగారిన వర్గాలకు అండగా నిలిచి, భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో ప్రజల హక్కుల కోసం తన జీవితం అంకితం చేసింది. ఆమె ధైర్యం మరియు త్యాగం యువతకు మార్గదర్శకం” అని చెప్పారు.రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు భావోద్వేగంతో “ఆపాదమరణం ఎదిరించిన ఆమె పోరాట మార్గం మనందరికీ ఆదర్శం. రైతులు, కూలీలు, అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగం నేటికీ స్ఫూర్తినిస్తుంది. యువత ఐలమ్మ త్యాగాలను గుర్తుంచుకోవాలి” అని అన్నారు.ఈ కార్యక్రమం యువతకు స్ఫూర్తి నింపేలా, తెలంగాణ వీర చరిత్రను గుర్తుచేసేలా ఘనంగా జరిగింది.

# చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నిర్మూలన కొరకు వీరనారి తెలంగాణ స్ఫూర్తి ప్రదాత శ్రీమతి చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఎఫ్ సి ఐ గెట్ ఐలమ్మ గారి చిత్రపటానికి పూలదండలు వేసి జోహార్లు అర్పిస్తూ రజకులు ఇతర కుల సంఘాల నాయకులు అన్ని పార్టీల నాయకులు పాల్గొని చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి నిర్వహించిన నగునూరి కనుకయ్య అధ్యక్షులు నగునూరు కనకయ్య ఆధ్వర్యంలో కార్యక్రమానికి రజక సంఘం వ్యవస్థాపన నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహ వ్యవస్థాపకులు పాలడుగుల కనకయ్య బొడ్డుపల్లి నారాయణ ముఖ్య అతిథులుగా పిలుచుకొని పార్టీ నాయకులను కుల సంఘాలను సంఘాల నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వారి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లేశ్వర రజక సంఘం రాపాల మల్లయ్య అధ్యక్షులు. ఉపాధ్యక్షులు పున్నం కుమార్. ముక్కెర భూమయ్య.. దరువుల శీను మామిడిపల్లి కృష్ణ. బొట్లచెర్ల సతీష్. దురిసేటి భాగ్య. తంగళ్ళపల్లి రమేష్. పీర్లపల్లి పెనుగొండ పోశం.వివిధ పార్టీల నాయకులు. కందుల సరూప సతీష్ మాజీ కార్పొరేటర్ బూర్ల శ్రీనివాసు. ఆడపు%శీ% రాజేశం బోట్ల స్వామి బొట్ల పోషం. మానాల ప్రభాకర్. సుంకనపల్లి లక్ష్మణ్. గౌస్ బాయ్. షరీఫ్ బాయ్. మంద రవి. శ్యామ్. మొగిలి. తదితరులు రజక కులస్తులు మరియు అన్ని పార్టీల నాయకులు ఘనంగా 40 వర్ధంతి చాకలి ఐలమ్మ వర్ధంతిని అన్ని కుల సంఘాలు పార్టీలు రజక నాయకులు పాల్గొని పూలమాల స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తూ ఘనంగా నిర్వహించారు



# ఘనంగా పెద్దతూప్రలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు

శంషాబాద్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక)తెలంగాణ చరిత్రలో అణచివేతకు ఎదిరి, రైతాంగ హక్కుల కోసం బలంగా నిలిచిన నిప్పుకణిక%౫% వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు శంషాబాద్ మండలం పెద్దతూప్ర గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎంపిపి జయమ్మ మాట్లాడుతూ “భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం ప్రతి మహిళకు, ప్రతి తెలంగాణవాడికి స్ఫూర్తి. ఆమె చూపిన ధైర్యమే ఈరోజు సమానత్వం సాధ్యమైందని చెప్పాలి” అని అన్నారు.సీనియర్ నాయకుడు బి లక్ష్మయ్య మాట్లాడుతూ %-% “ఐలమ్మ పోరాటం వల్లే బలహీన వర్గాలు తలదించుకోకుండా హక్కుల కోసం నిలబడే ధైర్యం సంపాదించాయి. ఆమె నిజమైన తెలంగాణ కూతురు” అని పేర్కొన్నారు.మరో సీనియర్ నాయకుడు డి నరసింహ మాట్లాడుతూ “ఇలాంటి వర్ధంతి కార్యక్రమాలు యువతలో చైతన్యం నింపుతాయి. ఐలమ్మ ఆత్మవిశ్వాసం, ధైర్యం తరతరాలకు మార్గదర్శకం” అని తెలిపారు.కార్యక్రమంలో డి రాజు, డి అంజయ్య, డి గౌతమ్, డి నరేష్, డి శేఖర్, డి కుమార్, ఎన్ చెన్నకేశవ్, ఎన్ మహేష్, ఎం రాములు, ఎండి ఆజం, బి ఆంజనేయులు, డి నారాయణ, సిద్ధార్థ్, డి మహిపాల్, డి విష్ణుచైతన్య, డి సాయిబాబా, జీ వంశీ, డి రమేష్, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# గోదావరిఖని చౌరస్తా నుండి భాస్కరరావు భవన్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లిన బాధితులు




'మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని (ఏఐటి యుసి )ఆఫీస్ భాస్కరరావు భవన్ ముందు మారుపేరు విజిలెన్స్ పెండింగ్ (డిపెండెంట్ లు) బాధితులు పాత్రికేయుల సమావేశం నిర్వహించినారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు నుండి సింగరేణిలో మెడికల్ అన్ఫిట్ వారసులకు ఉద్యోగాలు పెట్టించుకోవడం కోసం దరఖాస్తు చేసుకుంటే, సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగాలు కల్పించాల్సిన సింగరేణి యాజమాన్యం వారసునికి ఉద్యోగం ఇవ్వడం కొరకు విజిలెన్స్ ఎంక్వయిరీ అనే కొర్రీని పెట్టీ, మారుపేరు గల ఉద్యోగస్తులు వారసునికి ఉద్యోగం ఇయ్యకుండా సంవత్సరాలు గడుపుతూ వారసుల ఏజ్ బార్ అయ్యేవరకు వేధిస్తున్నారంటూ, సింగరేణి యాజమాన్యం మొండి వైకరిని విడనాడకుండా మాజీ ఉద్యోగస్తుల మరియు డిపెండెంట్ లను, నిత్యం కాలయాపన చేస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నదని, మారుపేరు వారసులు( ఏ ఐ టి యు సి )నాయకులకు మొరపెట్టుకుంటూ గత ఏడు సంవత్సరాలుగా ఉద్యోగాలు రాక నిరీక్షిస్తూ ఉపాధి కొరకు అడ్డా కూలీలుగా మారుతున్నామని రోజువారి కూలీ చేసుకుంటూ బతుకుతున్నామని మాసమస్యను వెంటనే పరిష్కరించాలని, గుర్తింపు సంఘంగా ఎన్నికైన (ఏ.ఐ టి యు సి) గతంలో స్ట్రక్చర్ మీటింగ్లో మారుపేరు సమస్యను పరిష్కరించుట కొరకు సింగరేణి యాజమాన్యంతో ఒప్పందాలు చేసుకున్నారని, ఒప్పందాలు చేసుకుని నెలలు గడుస్తూ వస్తున్న, గుర్తింపు సంఘం వారి ఒత్తిడి లేకపోవడంతో సింగరేణి యాజమాన్యం మారుపేరు మరియు విజిలెన్స్ పెండింగ్ సమస్యలపై ఏ విధమైన నిర్ణయం తీసుకుంట లేదని, ఈనెల 12న జరిగే సింగరేణి స్ట్రక్చర్ మీటింగ్లో మళ్లీ మారుపేరు వారసుల పక్షాన మాట్లాడాలని, ఉద్యోగాలు ఇప్పించుటకు ఒక సర్క్యులర్ విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘంగా ఉన్నటువంటి (ఏ ఐ టి యు సి.)నాయకులు సీతారామయ్య గారు వారి సంఘం నాయకులందరూ, రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారిని నేరుగా కలిసైనా, ఈసమస్యపై సర్క్యులర్ జారీ చేయించాలని, గోదావరిఖని భాస్కర రావు ముందు నిరసన చేస్తూ, అలాగే సింగరేణి యాజమాన్యానిపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చి మాసమస్యను త్వరగా పరిష్కరించాలని, మారుపేరు విజిలెన్స్ పెండింగ్ బాధితులు(వారసులు) వేడుకున్నారు. అక్కడే ఉన్న (ఏ.ఐ టి యు సి)అధ్యక్షులు సీతారామయ్యగారు, బాధితులందరినీ పిలిపించి, ఈ సమస్య పై గుర్తింపు సంఘంగా మేము స్ట్రక్చర్ మీటింగ్లో ఒత్తిడి చేయడం వలననే యాజమాన్యం మినిట్స్ లో ఈ సమస్యను పొందుపరిచి మారుపేరు వారసులైన మీ అందరి సమస్యను ఉద్యోగాలు ఇప్పించుట కొరకు సింగరేణి సంస్థ అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ కు మీ ఫైల్ ను పంపినదని అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ రావాలంటే సింగరేణి యాజమాన్యాన్ని మేము ఎంత ఒత్తిడి చేసినా ఫలితం శూన్యమని, రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మంత్రులే ఈ సమస్యపై ముందడుగు వేసి అడ్వకేట్ జనరల్ పై ఒత్తిడి తీసుకువచ్చి అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ ను సింగరేణి యాజమాన్యానికి వెంటనే పంపిస్తే మీ సమస్య పరిష్కారం అవుతుందనీ ఏఐటియుసి నాయకులు సీతారామయ్య గారు తెలుపగా! దానికి బాధితులు గుర్తింపు సంఘంగా ఎన్నికైన మీరు కాకుంటే మా సమస్యను ఎవరు పట్టించుకుని పరిష్కరిస్తారంటూ మొరపెట్టుకున్నారు. సీతారామయ్యగారూ మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే మాఎమ్మెల్యే కూనమ్నేని.సాంబశివరావు గారితో కలిసి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వెంటనే సింగరేణి వ్యాప్తంగా ఉన్న మారుపేరు సమస్యలతో బాధపడే వారి సమస్యలను పరిష్కరించాలని అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ వెంటనే సింగరేణి సంస్థకి విడుదల చేయించాలని, వన్ టైం సెటిల్మెంట్ కింద వారసులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని వివరిస్తాం అని తెలియపరచడంతో బాధితులు మీరే ముందుండి మా సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు... ఇట్టి ప్రెస్ మీట్ లో జక్కు శ్రావణ్, లక్క శ్రావణ్ గౌడ్, ఇంజపల్లి ఓం ప్రకాష్, తిరుమల శ్రీనివాస్, హరీష్ యాదవ్, డిష్ బాబు, సందీప్, సంకేత్, కిరణ్, మోత్కూరి రవికుమార్, కాసు బీరయ్య, వంగ సంతోష్, లెనిన్, నరేష్, ధనాడ రాజు, పెంటయ్య, అంజయ్య, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జ్వరం తగ్గే వరకు ఆసుపత్రిలో చికిత్స పొందండి

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం : వాతావరణం లో ఏర్పడిన మార్పు వల్ల విపరీతంగా వస్తున్న విష జ్వరాలపై గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ డాక్టర్ ప్రొఫెసర్ అశోక్,మరో సీనియర్ డాక్టర్ ప్రొఫెసర్ స్వప్న అనేక విషయాలు తెలిపారు.విష జ్వరాలు వాటి ప్రభావం వల్ల పలు కాలనీలో పెరుగుతున్న విష జ్వర బాధితుల విషయమై ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ... వాతావరణ మార్పు వల్ల ఏర్పడిన పరిస్థితుల్లో ప్రజలు చల్లటి పదా ర్థాలు తీసుకోకూడదని, శుచి శుభ్రత పాటించాలని వేడి వేడి ఆహార పదార్థాలను భుజించాలని పరిసరాలను పరిశుభ్రంగా చూసుకుంటూ దుమ్ము ధూళి నుండి జా గ్రత్తగా ఉండాలని తెలిపారు వీటి పట్ల నిర్లక్ష్యం వ్యవహ రించడంతో ఈ విష జ్వరాలు తరచుగా ప్రభ లుతున్నా యని ఇది ఒక అంటువ్యాధి లాగా కూడా సోకుతుందని అన్నారు. ప్రాంతీయ ఆసుపత్రికి ప్రతిరోజు 60 నుండి 70 మంది ఔట్ పేషెంట్లుగా వస్తున్నారని ఈ జ్వరాలు రెండు మూడు రోజుల తర్వాత దాని అసలు స్వరూపం తెలుస్తుందని ప్లేట్లెట్స్ తగ్గిపోవడం, రక్త కణాల సంఖ్య తగ్గడం వంటి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ జ్వరం సోకిన వాళ్ళు వెంట వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స తీసుకోవాలని తగ్గిపోయిందని నిర్లక్ష్యం చేస్తే మళ్లీ వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వప్నఎమర్జెన్సీ కేసుల ప్రత్యేక నిపుణురాలు మాట్లాడుతూ... క్షణిక ఆవేశంతో యువత హ్యాంగింగ్ వేసుకోవడం పాయిజన్ తీసుకోవడం అగ్నికి ఆహుతి కావడం లాంటి కేసుల్లో ఇరుక్కుపోతున్నారని వారు కాస్త ఆలోచించాల ని అలాగే పాము కుట్టిన తేలు కుట్టిన ఏర్పడే ఉపద్రవం వల్ల తొందరగా ఆస్పత్రికి వస్తే సరైన మందులు ఇచ్చి వారి ప్రాణానికి హాని లేకుండా చికిత్స అందిస్తున్నామ ని అన్నారు. చాలా వరకు ఎమర్జెన్సీ కేసుల్లో వచ్చే రోగి బాధితులను తక్షణ చికిత్స అందిస్తూ వారి ప్రాణాలకు హాని రాకుండా మా వద్ద ఉన్న అన్ని రకాల పరికరాలను మందులను వినియోగించుకుంటూ అందరి సహకా రంతో వారికి ప్రాణ రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. దీని కొరకు రాష్ట్రవ్యాప్తంగా టోల్ ఫ్రీ నెంబర్ ని ఏర్పాటు చేశామని అన్నారు. కొందరు తమకు జరిగిన అన్యాయా న్ని డైరెక్ట్ గా చెప్పడంలో వెనుకంజ వేస్తున్నారు కాబట్టి ఈ టోల్ ఫ్రీ నెంబర్ 14416 ద్వారా ఎమర్జెన్సీ స్పెషలి స్టులు తో విషయం చెప్పుకొని రక్షణ పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని కూడా తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ వల్ల ఎవరైనా తమకు జరిగిన అన్యాయాన్ని అందరి ముందు చెప్పడం ఇష్టం లేనివారు ఈ టోల్ ఫ్రీ నెంబర్తోతమకు జరిగిన సంఘటనలు తెలియజేస్తే ఫోన్ మాట్లాడేవారు కూడా వైద్య నిపుణులు కాబట్టి అందులో వారు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అలాగే ఇంకా ఏమైనా అవసరం ఏర్పడినప్పుడు దగ్గరే ఉన్న ఆస్పత్రిలో వెళ్లి కలపండి అనిచెప్పి వాళ్లకు ధైర్యాన్ని ప్రసాదిస్తారని డాక్టర్ స్వప్న తెలిపారు. ఇందువల్ల ఇప్పటి వరకు చాలామంది కూడా న్యాయం జరిగిందని కూడా వారు తెలిపారు.అలాగే ఆర్ఎంఓ కూడా ప్రాంతీయ ఆసుపత్రిలో చేపడుతున్న అన్నిరకాల చికిత్సల గురించి తెలిపారు ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వప్న తో పాటు ఆర్ఎంవో అరుణ తదితరు లు పాల్గొన్నారు.



# బోయిన్ పల్లి బస్టాప్‌లో ప్రయాణికుడి ఫోన్ చోరీ..

## బాధితుడి రెండు బ్యాంకు ఖాతాల నుంచి లక్షల రూపాయల బదిలీ..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 10 హైదరాబాద్ కొత్త సిమ్ వాడటంలో ఆర్టీసీ బస్సులో పోయిన సెల్‌ఫోన్ ఓ ప్రయాణికుడికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఫోన్‌తో పాటు ఏకంగా రూ.6.15 లక్షలు తన బ్యాంకు ఖాతా నుంచి మాయం కావడంతో బాధితుడు లబోదిబోమంటున్నాడు.ఈ ఘటన హైదరాబాద్‌లోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన ఎం. ప్రసాదరావు ఈ నెల 2న ఉదయం బోయిన్ పల్లి బస్టాప్‌లో నాందేడ్ వెళ్లే బస్సు ఎక్కారు. కాసేపటికే తన ఫోన్ కనిపించడం లేదని గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ఆయన బోధన్ చేరుకున్నాక పాత నంబర్‌ను బ్లాక్ చేయించి, అదే నంబర్‌పై కొత్త సిమ్‌కార్డు తీసుకున్నారు. అయితే కొత్త ఫోన్ లేకపోవడంతో ఆ సిమ్‌ను వెంటనే ఉపయోగించలేదు.ఇదే అదనుగా భావించిన దొంగ పాత ఫోన్‌లోని ఫోన్‌పే యాప్‌ను ఉపయోగించి ప్రసాదరావుకు చెందిన కెనరా బ్యాంకు ఖాతా నుంచి రూ. 4 లక్షలు, మరో సేవింగ్స్ ఖాతా నుంచి రూ. 2.15 లక్షల చొప్పున మొత్తం రూ. 6.15 లక్షలు బదిలీ చేసుకున్నాడు. ఈ నెల 6వ తేదీన ప్రసాదరావు కొత్త ఫోన్ కొనుగోలు చేసి, అందులో తన సిమ్ వేయగా అసలు విషయం బయటపడింది. తన ఖాతాల నుంచి భారీగా డబ్బు డ్రా అయినట్టు వచ్చిన మెసేజ్‌లు చూసి ఆయన నివ్వెరపోయాడు.వెంటనే తేరుకుని నిన్న బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు కొత్త సిమ్ తీసుకున్నప్పటికీ, దాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురాకపోవడం వల్లే నిందితుడికి లావాదేవీలు జరిపేందుకు సమయం దొరికిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# భూమి సమస్యపై గ్రామస్తులు రోడ్డుపై ధర్నా

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మనసాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజువెంకట్రావుపల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్ భూమి సమస్యపై గ్రామస్తులు రోడ్డుపై ధర్నా నిర్వహించడంతో గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగింది. ఈ సందర్భంగా పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుటకు, అనవసర సంఘటనలు జరగకుండా ఉండేందుకు సి ఆర్ పి సి సెక్షన్ 144 ( బి ఎన్ ఎస్ ఎస్ 163) అమలు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసులు కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నాం. పరిస్థితి అదుపులో ఉంది. – ఎస్ఐ సి. హెచ్ గణేష్ ముస్తాబాద్

# నూతన కార్యవర్గ ఎన్నిక



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 10 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్) జగిత్యాల జిల్లా కేంద్రం లో బుధవారం రోజున హెయిర్ బస్ డ్రైవర్ యునియన్ అసోసియేషన్ సమక్షంలో కోత్త కార్యవర్గ సభ్యులను ఎన్ను కోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా, ఈ. నరేష్అధ్యలలుగా, పి. వి రమణ –ఉపాదక్షులుగా, డి. రాకేష్ కుమార్, కె. తిరుపతి. ప్రధాన కార్యదర్శిగా, యం రమేష్, యం. స్వామిక్యాషియర్గా, ఆర్ రాజన్న ప్రచార కార్యదర్శిలుగా, ఎ. రాకేష్ కె. రాజన్న, యం. డి అజ్జు జి. తిరుపతిసలహదారులుజి కె. అంజయ్య డి. నరేష్ఎ. లక్ష్మణ్ బి. ప్రశాంత్ సిహెచ్. నర్సయ్య లను ఎన్నుకోగా నూతన హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పి. వి. రమణ ఏకగ్రీవంగా ఎన్ని కొవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన హైర్వర్స్ డ్రైవర్ సోదరులందరూ క్రమశిక్షణతో మన డ్రైవింగ్ పట్ల ఏకాగ్రతతో బస్సు నడపాలని ప్రయాణికులను సమయపాలనలో గమ్య స్థానాలకు చేర్చేలని బస్సు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ తో మాట్లాడొద్దని తెలిపారు. నాకు ఇంతటి గొప్ప బాధ్యతను కల్పించినదుకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాతోటి డ్రైవర్ సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి విషయాన్ని ఈ మీటింగ్ కి వచ్చిన ప్రతి ఒక్క డ్రైవర్ సమక్షంలో తీసుకున్నటు వంటి నిర్ణయం ఇట్టి నిర్ణయంలో ఎలాంటి మార్పులు ఉండవు ఇట్ట నిర్ణయానికి ప్రతి డ్రైవర్ సహకరించాలి అలాగే ఇరోదు. డ్యూటిలో ఉండి మిటింగు రాలేని డ్రైవర్స్ అందురు. ఇట్టి నిర్ణయానికి మద్దతుంచగలరు, సహరించగలరు. ఇది మన డ్రైవర్స్ అందరి సమక్షంలో జంగనానిర్ణయం ఈ తీర్మానికి కట్టు బడి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెయిర్ బస్ డ్రైవర్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి భాగం ఫౌండేషన్ ఆర్థిక సాయం



మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలంలో చదువుల్లో రాణిస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో భాగం సేవా ఫౌండేషన్ ఒక అడుగు ముందే ఉంటుంది. ఫౌండేషన్ సేవలను కొనసాగిస్తూ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సిహెచ్ పూజితకి బుధవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ రూ. 10 వేల రూపాయలు ఆర్థిక ప్రోత్సాహంఅందించారు. తల్లిదండ్రులు లేని పూజిత అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉంటూ, ఇంటి పనుల్లో చేదోడువాదోడుగా ఉంటూనే క్రమశిక్షణతో చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో పట్టుదలతో ఉన్నతమైన చదువులతో తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఏకాగ్రత, అంకితభావంతో చదివితే లక్ష్యాలను సాధించడం కష్టమేమీ కాదన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెంది చదువులపై మక్కువ చూపే విద్యార్థులకు భాగం సేవ ఫౌండేషన్ భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 10 హైదరాబాద్ తొలితరం తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా దురిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో నీరుకుళ్ళ రజక సంఘం చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకుడు దురిశెట్టి రాంబాబు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటాలు మరువలేనివని తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన ఘనత ఐలమ్మ కే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనుషులు కొత్తపెల్లి సారంగం పరికరాల సారంగం రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దురుశెట్టి శ్రవణ్ శనిగరపు వీరన్న కొమురయ్య గొల్లపల్లి అశోక్ కొత్తపల్లి శ్రీను పరికరాల సాంబయ్య దురిశెట్టి మల్లయ్య తెలంగాణ ఉద్యమ నాయకులు డాక్టర్ కోటేశ్వర్ ఆర్షం మధుకర్ పెద్ద ఎత్తున రజక సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పరిష్కారమే ప్రధాన లక్ష్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 10 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంబిపూర్ లోని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కార్యాలయంలో గురువారం నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీల సభ్యులు మహిళలు ఎమ్మెల్సీ షంబిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలా సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఉన్న సమస్యలు తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎలాంటి సమస్య అయినా నా దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కార దిశగా తీసుకు వెళ్తానని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమే తన లక్ష్యమని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## శంషాబాద్ విమానాశ్రయంలో 14 కోట్ల

# గంజాయి స్వాధీనం

### బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడు రిజ్వీ అరెస్ట్

శంషాబాద్. సెప్టెంబర్ 10(మన సాక్షి గొంతుక)శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరోసారి భారీగా గంజాయి రవాణా బహిర్గతమైంది. బుధవారం సాయంత్రం భద్రతా అధికారులు తనిఖీల్లో రూ. 14 కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి సామాను తనిఖీ చేయగా, అందులో 13.9 కిలోల గంజాయి దొరికింది. నిందితుడిని హైదరాబాద్‌కు చెందిన్ రిజ్వీగా గుర్తించిన అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గంజాయి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని విమానాశ్రయ భద్రత అధికారులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈగిల్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, తరచూ వెలుగుచూస్తున్న డ్రగ్స్ దందాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిపుణులు మాట్లాడుతూ రాష్ట్రం డ్రగ్స్ రవాణాకు కేంద్రంగా మారుతున్న ప్రమాదం ఉంది. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్‌లోనే రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను పట్టుకోవడం, సమస్య తీవ్రతను చాటుతోంది. భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకోవాలి” అని సూచించారు.

# ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి విజయవంతం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 10 హైదరాబాద్ ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ వేల్పుల గణేష్ మాదిగ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వికలాంగులు ఆసరా పెన్షన్ దారుల పెంపునకు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు 15వ తారీకు రోజున( ఎమ్మార్వో) తాసిల్దార్ కార్యాలయం ముట్టడికి నదునూరి రఘు మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు పిలుపునివ్వడం జరిగినది. నాగయ్య పల్లె లో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అందులో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులు భాగస్వాములై ఈనెల 15న తలపెట్టిన తాసిల్దార్ కార్యాలయం ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాగయ్య పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు మాదాసి సూరయ్య మాదిగ మండల సీనియర్ నాయకులు హర్షం స్వామి మాదిగ డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్ మాదిగ వేరుపుల గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విరోచిత పోరాటం

# ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి



శంషాబాద్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక):తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ త్యాగాలను ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి కాలనీలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ %–% “ఐలమ్మ ఒక సామాజిక వర్గానికి సంబంధించిన నాయకురాలు కాదు%ా% అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన నాయకురాలు” అని గుర్తుచేశారు. ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలన, ఫ్యూడల్ ప్రభువుల దుర్మార్గాలపై జరిగిన సాయుధ రైతాంగ పోరాటం నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆనాడు కమ్యూనిస్టులు ప్రాణాల పణంగా పెట్టి పోరాడిన తీరు నేటి సమాజానికి ఆదర్శమని చెప్పారు. అలాగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను మతం%–%కులం అంటగట్టి వక్రీకరించేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆయన విమర్శించారు. సాయుధ పోరాటంతో సంబంధం లేని నాయకులు తెలంగాణ విలీనంపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, రజక సంఘం నాయకులు రమేష్ రాజు, నాగేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్, రమేష్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి గోపీనాథ్ కుటుంబానికి అండగా నిలబడండి... కేటీఆర్





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 10 హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో మాగంటి గోపీనాథ్ కుటుంబానికి ప్రజలంతా అండగా నిలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఓ సర్వే ప్రకారం జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీదే గెలుపు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒకటి కూడా నెరవేర్చలేదని ఆ పార్టీకి ఓటేస్తే మీ ఇల్లు మీరే కూల్చుకున్నట్లు అని ఆయన అన్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థి విషయంలో బిఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పేరు దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తుంది. ఈ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ తో సహా సునీత కూడా పాల్గొన్నారు. సునీత పేరు ని ఖరారు చేసినట్లు తెలుస్తుంది రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని చూస్తుంది. కాగా ఈ ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలు వ్యూహ ప్రతి వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి దివంగత నేత మాగంటి గోపీనాథ్ కుమార్తెలు అక్షర దిసిరా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేస్తున్నారు మూడు రోజులుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పర్యటిస్తూ ప్రజల నాడిని తెలుసుకుంటున్నారు. బూత్ స్థాయి నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ సమన్వయ దిశగా ముందుకెళ్తున్నారు.

# కుత్బుల్లాపూర్ లో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 10 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కె.వి.రెడ్డి నగర్ లో బుధవారం ఉదయం వాకింగ్ చేస్తున్న బాలమణి అనే వృద్ధ మహిళ మెడలో నుండి బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు చైన్ లాక్కొని పారిపోయారు. ఈ ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ ప్రాంతంలో గల సీసీ కెమెరాలు పరిశీలించారు. ఈ సంఘటనతో కె.వి.రెడ్డి నగర్ లో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

# ఆర్వో ప్లాంట్ అందించిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 77000 రుపాయలతో విలువ గల ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైర్ మెటీరియల్, మరియు అలారమ్ బెల్ విరాళంగా అందించటం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారీ ( ఎం ఈ ఓ ) రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించటం కోసం ఆర్ ఓ ప్లాంటు అందించిన దాత చిట్నేని మాధవీ - వెంకటేశ్వర్ రావ్ ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరు కూడా సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి, ఉపాధ్యాయులు ఎల్లయ్య,వెంకటేశ్వర్లు, వేణు, శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు చిట్నేని సరిత శ్రీనివాసరావు,షాద శ్రీనివాస్, చిట్నేని అంజన్ రావు, విద్యాసాగర్ రావు కోల అక్షయ్, ఎల్ల గౌడ్, సడిమెల బాలయ్య, సబ్బని కమలాకర్, బొంపల్లి సురేందర్ రావు, తల్లిదండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.




# ఉన్నత పాఠశాలను సందర్శించి క్లాసులు పరిశీలించిన డీఈవో

మన సాక్షి గొంతుక న్యూస్/మోటకొండూర్:మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ బుధవారం సందర్శించారు.ఉన్నత పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయుల బోధనాతీరు, విద్యార్థుల ప్రతిస్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్. జి.టి అయి,గణిత సబ్జెక్ట బ్యాగ్రౌండ్ కలిగిఉన్నా పాఠశాల అవసరాలు దృష్ట్యా జీవశాస్త్రం సబ్జెక్టును బోధిస్తూ పిల్లలకు చక్కగా బోధిస్తున్న ఉపాధ్యాయులు మైదం గోవర్ధన్ ని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.అనంతరం మధ్యాహ్న భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా విద్యార్థులతో పాటు కూర్చుని వారితో మాట్లాడుతూ కలిసి భోజనం చేశారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం లోకేష్ కుమార్,ఆర్.శ్రీదేవి,వెంకటేశ్వర్ రెడ్డి,యన్.శ్రీదేవి,ఇ.నరేందర్,యం.గోవర్ధన్ అందరినీ అభినందిస్తూ విద్యార్థుల సంఖ్య పెరగడానికి మరింత కృషిచేయాలని తెలిపారు.



# జర్నలిస్టు రఘునందన్‌ను పరామర్శించిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

షాద్ నగర్ సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక):ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేశంపేట మండలం సాక్షి జర్నలిస్టు రఘునందన్ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా (కెపి) మాట్లాడుతూ %-% "ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి. జర్నలిస్టులు తరచూ రోడ్డు ప్రయాణాలు చేయాల్సి రావడంతో మరింత జాగ్రత్త అవసరం. రఘునందన్ త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుంటున్నాం" అన్నారు.టిడబ్ల్యుజెఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ %-% "జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతపై శ్రద్ధ వహించడం మా బాధ్యత. ఇలాంటి ప్రమాదాల సమయంలో సంఘం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొని రఘునందన్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షించారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెంబర్తి రజక సంఘం నాయకులు అన్నారు.భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ గారి 40 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎదునూరి నర్సయ్య,ఉపాధ్యక్షులు బాలనర్సయ్య,కార్యదర్శి చల్లగురుగుల శ్రీనివాస్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# పచ్చదనమే ప్రాణాధారం




రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక):"పుట్టినరోజు అంటే కేక్ కట్ చేసి కొవ్వొత్తులు ఆర్పేయడం కాదు, భవిష్యత్ తరాలకు ఆమ్లజని అందించే చెట్టు నాటడమే నిజమైన వేడుక" అని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ సందేశమిచ్చారు.తన జన్మదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. పచ్చదనమే ప్రాణాధారం. ఒక్కొక్కరు పుట్టినరోజు సందర్భంగా ఒక చెట్టు నాటితే సమాజానికి గొప్ప బహుమానమే అవుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట్ రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీసాల వంశీ, కడ్తాల్ మండల అధ్యక్షుడు రేవంత్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మణ్, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని... వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా.. అదనపు కలెక్టర్ బెన్షలోమ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలాగే వివిధ శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు.చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని,ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల జిల్లా అభివృద్ధి అధికారి నరసింహ రావు,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రాజ్ యాదవ్, చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్,మనవరాలు శ్వేత,జనగామ జిల్లా టౌన్ రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నర్సింహులు,నాయి బ్రాహ్మణ సంఘ కార్యదర్శి అవినాష్,బిసి సంఘం అధ్యక్షుడు వీరస్వామి,బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాయ మల్లేష్,దిశా కమిటీ సభ్యుడు శ్రీనివాస్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి.

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు అరెల్ల భాస్కర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్వర్యంలో 10-9-2025 బుధవారం రోజున చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన సమితి మండల అధ్యక్షులు అరెల్ల భాస్కర్ ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ నిజాం పాలనకు వ్యతిరేకంగా,దున్నే వారిదే భూమి అని పోరాడిన గొప్ప వనిత అని, విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బచ్చన్నపేట రజక సంఘ%శీ% అధ్యక్షులు దేవరకొండ వెంకటేష్, పోచంపల్లి సిద్దులు, రజక సంఘ నాయకులు వెంకటేష్, బాలరాము,శ్రీను మధు, నాగరాజు, క్రాంతి, సిద్దులు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక)ఎన్నికల్లో అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలయ్యాక రైతులను, కార్మికులను, ఉద్యోగులను, అన్నివర్గాల ప్రజలను తుంగలో తొక్కిందని మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు పదేళ్లపాటు రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడారని, ప్రజలందరినీ మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను తొలగించారని గుర్తు చేశారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తోసివేసి, యూరియా కోసం గంటల తరబడి లైన్లలో నిలబెట్టే పరిస్థితి తీసుకొచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు చెరో ఎనిమిది మంది ఎంపీలు గెలిచినా, రైతుల కష్టాలు, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, కేంద్రం చేసే పనులకు మాత్రమే ప్రభుత్వం మద్దతుగా నిలుస్తున్నారని మండల అధ్యక్షులు వీరన్న ధ్వజమెత్తారు.తక్షణమే రైతులకు యూరియా అందించాలని, రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## జిల్లా ఉత్తమ అవార్డు పొందిన టీచర్ కు ఎమ్మెల్యే, డీఈవో సన్మానం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయో సైన్స్ బోధించే శ్రీనివాస్ చారికి జిల్లా ఉత్తమ అవార్డు వరించింది. ఉపాధ్యాయ దినోత్సవం 2025 సందర్భంగా బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు టీచర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, మేమెంటో, సర్టిఫికెట్ అందజేశారు. ఎప్పుడు ఎక్కడ పనిచేసిన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే అన్నారు.



## ఎంపీటీసీ, జడ్పీటిసి ల ఓటర్ లిస్టును ప్రదర్శించిన మండల అధికారులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ఎంపిటిసి, జడ్పీటిసిల వారీగా పోలింగ్ కేంద్రాల తుది జాబితా పబ్లిష్ చేయడమైనదని ఇన్చార్జి ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు. అలాగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ల ఓటర్ లిస్టు ప్రదర్శించడం అయినదని పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలి



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:)భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటి తరంలోని మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మారెడ్డి సూచించారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ:-వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిది.నిస్వార్థంగా ప్రజల కోసం కష్టపడ్డ నాయకులను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,పూన్న గణేష్ నేత,చిలుక ఉపేందర్ రెడ్డి,గట్ల రవీంద్ర,సురేందర్ కుమార్ (సురేష్),బొడ్డుపల్లి మహేందర్,పగడాల ఎల్లయ్య,పగడాల శ్రీశైలం,అంజి,దల్లి తదితర రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు,మహిళా నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని గుర్రంపోడ్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మది కీలక పాత్ర పోషించిందని,భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మది కీలక పాత్ర అని అన్నారు.ఆమె త్యాగం చిరస్మరణీయమైనదని వారు తెలిపారు.చాకలి ఐలమ్మ స్ఫూర్తిని పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పగిల్ల లాలయ్య, పోలేపల్లి నరసింహ,పోలేపల్లి యాదయ్య,పోలేపల్లి లాలయ్య,పోలేపల్లిసైదులు, పోలేపల్లి రవి, పగిళ్ల శీను,పోలేపల్లి రమేష్, ముష్టిపల్లి లింగస్వామి, పోలేపల్లి నరేష్, పోలేపల్లి ప్రశాంత్, పోలేపల్లి శేఖర్, పోలేపల్లి నాగరాజు, దుర్గారావు, మహేష్, అయితరాజు నాగరాజు, పోలేపల్లి అంజయ్య, గ్రామ యువకులు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు ఐలమ్మ

### ఆమె ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్






రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక):తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అజరామరమైన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె ఆశయ సాధనకై కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హైదర్‌గూడలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ఐలమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకత్వం” అని అన్నారు.తరువాత, రాజేంద్రనగర్ మున్సిపల్ నిధులతో నిర్మించిన నూతన రజక భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రజక సంఘం సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

### చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య.



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్‌పేట్ మహేశ్వరం గ్రామంలో తెలంగాణ ఉద్యమ దీక్షకు నాంది పలికిన, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుల్లూరి రాజుతో పాటు అమీర్‌పేట్ గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్,మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వా యాదయ్య,చెనయ్య,సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి యాదయ్య,మాజీ వాడు సభ్యులు బసవ యాదయ్య,మండల కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు నిగోలా బాలరాజ్,మాజీ వార్డు సభ్యులు బ్యాగరి రాజు పాల్గొన్నారు.గ్రామంలోని వివిధ కుల సంఘాల పెద్దలు,రజక సంఘం అధ్యక్షులు చాకలి చెన్నయ్యతో పాటు చాకలి సత్తయ్య,చాకలి రామచంద్రి,చాకలి బిక్షపతి,చాకలి శ్రీను,చాకలి మహేష్,చాకలి రవి,చాకలి అనిల్ కుమార్,చాకలి బాలకృష్ణ,చాకలి సామయ్య,చాకలి జంగయ్య,చాకలి ప్రభు,చాకలి మహేష్,చాకలి అంజయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మని స్మరించారు.

## ఉత్తమ టీచర్ అవార్డు గెలుచుకున్న ఉపాధ్యాయురాలు జ్యోష్ణ.



( మన సాక్షి గొంతుక ప్రతినిది మహేశ్వరం సెప్టెంబర్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోష్ణ జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తూ,నేటి బాలలే రేపటి పౌరులు అన్న ఆత్మవిశ్వాసంతో విద్య బుద్ధులు అందిస్తూ,ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంపు,విద్యార్థుల సంఖ్య పెంపు కోసం గ్రామ పూర్వ విద్యార్థుల మద్దతుతో,మన ఊరు %-% మన బడి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం వంటి పనులు చేస్తున్నారు.ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్ స్ఫూర్తిదాయక నాయకత్వంలో,అన్ని రకాల మౌలిక సదుపాయాలు,విద్యాసమాగ్రి జ్యోష్ణ టీచర్ భాగస్వామ్యం ఉంది.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, సహచర ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు జ్యోష్ణ కి అభినందనలు తెలిపారు.

## ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో రజక సంఘ అధ్యక్షుడు కలకోట సత్యం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 10 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి

(గంగాధర మధుసూదన్)తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత,నిజాం రజాకార్ల అరాచకాలకు,నిరంకుశత్వానికి,బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ ..చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికిపూల మాల వేసి నివాళిఅర్పించారు. ఈ సంధర్బంగా రజక సంఘం అధ్యక్షుడు....కలకోట సత్యం. మాట్లాడుతూతెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసంపోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆమె స్ఫూర్తితో మనమంతాముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు మండలం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



## పాల్వాయి గ్రామంలో ఫోటో స్టూడియో ఘనంగా ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:పాల్వాయి గ్రామంలో ప్రసాద్ ఫోటో స్టూడియోను ఘనంగా ప్రారంభించారు. స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక గ్రామ పెద్దలు, యువత హాజరయ్యారు.స్టూడియో యజమాని ప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్తులకు ఆధునిక ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలను అందించడం తన లక్ష్యమని తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు, వేడుకలు, ప్రత్యేక సందర్భాలన్నింటికీ నాణ్యమైన ఫోటోలు, వీడియోలు అందించేందుకు అత్యాధునిక కెమెరాలు, డిజిటల్ ఎడిటింగ్ సదుపాయాలు కల్పించామని ఆయన వివరించారు.గ్రామంలో కొత్తగా ఏర్పడిన ఈ స్టూడియో యువతకు ఆకర్షణగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. తక్కువ ధరల్లోనే ఉత్తమ సేవలు అందిస్తామని స్టూడియో నిర్వాహకులు హామీ ఇచ్చారు.

మన సాక్షి
గొంతుక
గురువారం11
సెప్టెంబర్ 2025

# పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా తెలంగాణ సాయుధ, భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిందని, సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు. తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల, ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు

# వీరవనితలుగా మారాలి



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండలంలో కిచ్చన్న మాట్లాడుతూ.... భూమి కోసం, భుక్తి కోసం... విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటితరం మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఇవాళ చాకలి ఐలమ్మ వర్థంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, పెద్దవూర సైదులు, మార్కెట్ కమిటీ సభ్యులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# రావి నారాయణరెడ్డి కి ఘన నివాళి

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కందుకూరు నవయుగ యూత్ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కి ఘన నివాళులు అర్పించడం జరిగింది తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ సాయుధ పోరాటాల యోధుడు భూమికోసం భుక్తి కోసం ప్రజలను ఏకం చేసిన ఆశాజ్యోతి అత్యధిక మెజారిటీతో గెలిచిన మొదటి మాజీ నల్లగొండ పార్లమెంటు సభ్యులు రావి నారాయణరెడ్డి కి 34 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన నవయుగ యూత్ సభ్యులు రాజు, చెన్నయ్య విష్ణు శ్రీకాంత్ గిరి మనోహర్ అనిల్ రాకేష్ పాండు బాలరాజ్ నవీన్ నరేష్ కృష్ణ ప్రవీణ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే ఐలయ్యకు మెమోరాండం అందజేసిన శ్రీధర్ రెడ్డి



సెప్టెంబర్10మన సాక్షి గొంతుకమోటకొండూరు మండలం భారతీయ జనతా పార్టీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు యొల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరెగూడెం గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం జరిగింది,చాలామంది రైతులు మాకు రుణమాఫీ జరగలేదని రైతుబంధు రాలేదని పాడి రైతులకు ఆరు మాసాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని మా అవసరాలకు పాల బిల్లు అందడం లేదని రైతులను పట్టించుకునే నాథుడే లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది,మోటకొండూరు మండలంలోని దుర్శగాన్ పల్లి గ్రామాన్ని సందర్శించగా అక్కడ మొత్తం దళిత కుటుంబాలే నివసించడం జరుగుతుంది, ఇందిరమ్మ ఇళ్ల గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ ఊర్లో ఒక్క ఇంద్రమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని అక్కడి దళిత ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది, ఎన్నికల ముందు మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన,కాంగ్రెస్ నాయకులు ఏ ఒక్కరికి కూడా ఇవ్వడం లేదని,గ్యాస్ 500 రూపాయలు ఏ ఒక్కరు కూడా బ్యాంకులో జమ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది, అలాగే పల్లె నిద్రలో భాగంగా మండలంలోని వర్టూరు గ్రామానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలిసి వివిధ మండలాల నుంచి గ్రామాలను విభజించి నూతన మండలం గా ఏర్పాటు చేసినటువంటి మూటకొండూరు మండలాన్ని ప్రభుత్వ భవనాలు రోడ్ లు బ్రిడ్జిలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రాథమిక పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తిచేయాలని స్థానిక సమస్యల పైన మెమోరాండం ఇవ్వడం జరిగింది,అలాగే మూటకొండూరు మండల కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణ గెలుపొందిన సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేయడం జరిగింది,మందారపు లింగస్వామి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని ప్రజలకు ధైర్యం చెప్పి మీ సమస్యల కోసం పోరాటం చేస్తామని స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేయాలని కోరడం జరిగింది,కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ నెంబర్ తండా కృష్ణ,కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్,గాజుల బాలరాజు,మల్గా అశోక్,వీరబోయిన నరేష్,పల్లె చంద్రశేఖర్,భూమండ్ల సతీష్,గాజుల ప్రవీణ్,మాటూరి వెంకటేష్,రేగు మల్లేశం,ఆలేటి నాగరాజు,నరసింహ దేవరకొండ,శివశంకర్ గాజుల, బంగారి పల్లె నరేష్,పానుగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు,

# అక్రమ మట్టి తవ్వకాలపై కొరడా



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలపై రెవిన్యూ అధికారులు కొరడా రూలిపించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలను సాగిస్తున్న టాక్టర్లను రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి కార్యాలయం సిబ్బందితో కలిసి తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మద్దెల రమాదేవి మాట్లాడుతూ చెరువుల నుంచి బావుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పిడుగుపాటుకు మడుపల్లి రైతు మృతి...



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన గడిపూడి వీరభద్రరావు(55) అనే వ్యక్తి పిడుగు పడి మృతి.ఈయన తన పొలంలో అరక దున్నిస్తున్న సమయంలో ఒక్కసారిగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు.అరక దున్నతున్న వ్యక్తికి పిడుగుపాటుతో స్పృహ తప్పి పడిపోయాడు.రైతు పొలంలో పనులు చేయిస్తుండగా జరిగిన ఈ సంఘటనతో మడుపల్లి గ్రామంలో వీరభద్రరావు కుటుంబంలో విషాదం నెలకొంది.

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

సెప్టెంబర్10మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని వై బి ఆర్ ఫంక్షన్ హాల్ లో నారపల్లి లోని గణ శ్రీ సాయి హాస్పిటల్ (జిఎస్ఎస్)హాస్పిటల్ ఆధ్వర్యంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా జి ఎస్ ఎస్



హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రఘురాం నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ ఫివర్స్,దగ్గు,జలుబు, టైఫాయిడ్,డెంగ్యూ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ హాస్పిటల్ డైరెక్టర్లు సూర్య వంశీ,మధు,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బిఎల్ నారాయణ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్,జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్,జిల్లా నాయకులు అంబటి రాజయ్య,మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్,గుర్రం మల్లేష్ జి ఎస్ ఎస్ హాస్పిటల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఫణి కుమార్,జిఎస్ఎస్ మార్కెటింగ్ పిఆర్ఓలు నవీన్,రవి,గోపి,శివ,సుశ్రుత గ్రామీణ వైద్యులు అశోక్,శ్రీనివాస్,అంజిరెడ్డి, దేవదాస్,లక్ష్మణ్,అత్రి, శ్రీనివాస్,ప్రసాద్,నాగరాజు, శ్రీనివాస్,రాజ్ కుమార్, ఎల్లారెడ్డి,మధు,రాజు, మచ్చగిరి,చందు,శ్యామ్ బాబు,శ్రావణ్ కుమార్, ఉపేందర్,నరేష్,మధు, తదితరులు పాల్గొన్నారు,

# ఇసుక మాఫియా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ సంపాదన




సెప్టెంబర్ 10 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం) మండల పరిధి లో బిక్కేరు వాగు నుంచి పరిమితులకు మించి అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న,చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు,మండలంలోని పలు గ్రామాలకు యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా,ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదలకు ఇల్లు నిర్మించే క్రమంలో ఉంది,ఇదే అదునగా భావించిన ఇసుకాసురులు అధికారులు నిర్ణయించిన రేట్లను పక్కనపెట్టి,ఇష్టమొచ్చిన రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు,సమయపాలన పాటించకుండా ఇసుక రవాణా చేస్తున్నారని అడిగితే బరాబర్ మాకు లెటర్ పర్మిషన్ ఉంది,ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తున్న ఇసుక మాఫియా,రెండు ట్రిప్పులకు పర్మిషన్ తీసుకొని నాలుగు ట్రిప్పుల ఇసుక కొడుతున్న మౌనంగా ఉంటున్న అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేసేదేమీ లేక చెప్పిన రేటుకు ఇసుక పోయించుకుంటున్నారు,



# గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం

సెప్టెంబర్10మనసాక్షి గొంతుక ఆత్మకూరు(యం)మండలం లో కూరేళ్ల గ్రామా నివాసి అయిన గడ్డం రవి,మూడు రోజుల క్రితం వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో ప్రమాదశస్థు ట్రాక్టర్ పైన నుండి జారీ పడి వారి చేతి ట్రాక్టర్ టైర్ కింద పడటంతో చేతికి గాయం అయ్యింది,నాగోల్ సాయి మారుతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని కూరేళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు,అనంతరం వారి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆరెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి,సహకారం తో 10,000/- ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు,

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



సెప్టెంబర్10 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోతురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను,మండల కేంద్రంలో ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి,పూలమాలలు వేసే విప్లవ జోహార్లు అర్పించారు, ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు,ఎలిమినేటి మురళీకృష్ణ మాట్లాడుతూ, నైజాం రజాకార్ల అరాచకాలను,విసునూరు దొర దౌర్జన్యాలను ఎదిరించిన వీర వనిత పోరాట చరిత్ర మర్చిపోలేనిది అన్నారు,ఈ కార్యక్రమంలో,రజక సంఘం రాష్ట్ర నాయకులు,ఎలిమినేటి బుచ్చయ్య,సంఘం ప్రధాన కార్యదర్శి,పైళ్ల ప్రశాంత్, ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ చైర్మన్,ఎలిమినేటి నగేష్,సీనియర్ నాయకులు జహంగీర్ సంఘం మాజీ అధ్యక్షులు,వెలిమెకన్నె సత్యనారాయణ,ఎలిమినేటి నరసింహ,సంఘం నాయకులు ఎలిమినేటి రామస్వామి, ఎలిమినేటి యాదయ్య, బాసాని రాములు,ఎలిమినేటి కనకయ్య,ఎలిమినేటి శ్రీనివాస్,పోతుగంటి ఉప్పలయ్య,బాసాని చంద్రయ్య,ఎలిమినేటి వెంకటేష్,వెల్లి మీ కన్నె ప్రశాంత్,ఎలిమినేటి సత్తయ్య, ఎలిమినేటి కిరణ్,బాసాని శంకరయ్య ఎలిమినేటి చంద్రయ్య,పైళ్ల యాదయ్య, గౌరారం స్వామి,పైళ్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు,

# ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలి




మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని నర్మెట్ట మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య పేర్కొన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య భోధన చేయాలని కోరారు.మల్కపేట ప్రాథమిక పాఠశాలలో జరిగిన మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశాల్లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలం వేణు,కీర్తి రమేష్,గోపాల్ రెడ్డి మరియు మండల ఉపాధ్యాయులు,సి.ఆర్.పి లు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ



మన సాక్షి గొంతుక ప్రతినిధి

మంచాల:చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిహెచ్ఎం రిటైర్డ్ ఎంఈఓ పోచం భావి మహేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ భూపోరాటాలకు, పుట్టినిల్లు చాకలి ఐలమ్మని అన్నారు. రాణి రుద్రమదేవి, కాకతీయ సామ్రాజ్య వీరనారి. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం భూ పోరాటాలు చేసి గొప్ప పోరాట యోధురాలని కొనియాడారు.

# దేశానికి వెన్నెముక యువత




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 10 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్) నేటి యువత భారతదేశంలో 54 కోట్లకు పైగా ఉన్నారని దానికిగాను వీరిని అన్ని రంగాలలో నేటి సమాజానికి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంతా కుమారి అన్నారు. గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మోడల్, కళాశాల విద్యార్థుల సమక్షంలో లీడ్ ఇండియా, బి బి కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో "యూత్ ఓరియంటేషన్ ప్రోగ్రాం " జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంత్ కుమారి,జగిత్యాల డిఎస్పి రఘు చందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బి బి కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో లీడ్ ఇండియా శిక్షణ తరగతులు యువతను ప్రేరేపించడానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా మాట్లాడుతూ ప్రస్తుతం యువత సెల్ఫోన్ మోజులో పడి సమయాన్ని వృధా చేస్తున్నారని, ఒక లక్ష్యం లేకుండా జీవిస్తున్నారని దీంతో జీవితాలు విచ్ఛిన్నమై సమాజానికి ఎలాంటి ఉపయోగం లేకుండా పోతున్నారన్నారు.కాంత కుమారి మాట్లాడుతూ చిన్న వయసులోనే లక్ష్యం ఏర్పరచుకొని దానికి అనుగుణంగా చదువుకొని నైపుణ్యాలు నేర్చుకొని ప్రతిరోజు దానిని మనం చేస్తూ జీవితాన్ని సాఫల్యత చేసుకోవాలని సూచించారు. డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ ప్రస్తుతం యువతీ, యువకులు చిన్న వయసులోనే డ్రగ్స్ కు అలవాటు పడి విలువైన జీవితాన్ని సమయాన్ని వారు చేతులారా నాశనం చేసుకుంటున్నారు అన్నారు. లీడ్ ఇండియా సమన్వయకర్త తాడూరి శ్రీనివాస ఆచార్య మాట్లాడుతూ లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా నేటి యువతను సమాజంలో గొప్పవారిగా తీర్చిదిద్దడానికి మానసిక శారీరక అంశాలను వారిని గొప్ప వారిగా తయారు చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. బి బి కే ఫౌండర్, చైర్మన్ బొమ్మెన కుమార్ మాట్లాడుతూ యువతకు మంచి అంశాలను బోధించడం తో పాటు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి బి బి కే ఫౌండేషన్ నిరంతర కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈవో నారాయణ, తహసిల్దార్ మహమ్మద్ జమీరుద్దీన్, ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, జిల్లా లీడ్ ఇండియా కోఆర్డినేటర్ డాక్టర్ వంశీకృష్ణ, కళాశాల, మోడల్ ప్రిన్సిపల్ ఏనుగు మల్లయ్య, సుంకే రవి, హైదరాబాద్ లీడ్ ఇండియా శిక్షకులు యాట సురేందర్, పత్యం శ్రీనివాస్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






## ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన

# 15 మంది టీచర్లు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా 15 మంది టీచర్లు ఎన్నికయ్యారు. బుధవారం కొంగరకలాన్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య చేతుల మీదుగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి, సర్టిఫికెట్లను, మెమొంటోలను అందజేశారు. బెస్ట్ టీచర్ అవార్డులను పొందిన వారిలో రవీంద్రరావు (కొత్తపల్లి), మరియా రాణి (జన్వాడ), పెంటయ్య (మహాలింగాపురం), రాధా (కొండకల్), శంకర్ (శంకర్‌పల్లి), శ్రీనివాస చారి (పర్వేద), రవీందర్ (టంగుటూరు), శ్రీనివాస్ (జన్వాడ), సుల్తానా (మహాలింగపురం), వీరేశం (గాజుల గూడ), శాంతి (ఎల్వెర్తి), యాదయ్య (పర్వేద), శివకుమార్ (మోకిల తాండ), సుల్తానా (శంకర్‌పల్లి), వెంకటేష్ (మహారాజపేట్) లు ఉన్నారు. అవార్డు పొందిన టీచర్లు మాట్లాడుతూ అవార్డులు రావడం గర్భంగా ఉందని, అవార్డులు మరింత బాధ్యతలను పెంచిందని తెలియజేశారు. తమకు సహకరించిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి అక్బర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రఘునందన్ రెడ్డి, మునీర్ పాష, నరేందర్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్ జగదీశ్వర్ పాల్గొన్నారు.




# రాజీవ్ యువ వికాసం పై త్వరలో శుభవార్త....?

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 10 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సర్కా ర్ నిరుద్యోగుల సమస్య పరిష్కారాదిశకై 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించేందుకు తీసుకువచ్చిన పథకం రాజీవ్ యువ వికాసం అయితే ఈ పథకం అమలులో కొంత జాప్యం జరిగింది. తాజాగా ఈ పథకంపై ఒక శుభవార్త అందబోతుందని త్వరలోనే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ పథకం అమలుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం అందుతుంది. ముందుగా 50 వేల రుణాలు అందించి ప్రజల్లో సానుభూతి పొంది స్థానిక ఎన్నికల్లో లబ్ధి దిశగా కాంగ్రెస్ సర్కార్ అడుగులేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# మృతుల కుటుంబాలను పరిమర్శించిన

## ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

తిరుమలాయపాలెం సెప్టెంబర్10 (మనసాక్షిగొంతుక)తిరుమలాయపాలెం మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామానికి చెందిన రామడుగు వెంకట్రావు ఏలువారి గూడెం గ్రామానికి మద్దికుంట్ల రాంరెడ్డి కొక్కిరేని గ్రామానికి చెందిన కుసుమ రాములు అనారోగ్య కారణంతో బుధవారం మరణించగా వారి పార్థివ దేహాలను సందర్శించి పూలువేసి నివాళు లర్పించిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఓరా వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ సిరిగద్దె ఉపేందర్ గుగ్గిల అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ వెన్నం సుధాకర్ రెడ్డి మిర్యాల విక్రం రెడ్డి నంద్యాల శ్యామ్ సుందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ మద్దికుంట్ల రాంరెడ్డి రామడుగు ప్రభాకర్ రావు నిమ్మల వెంకన్న నిమ్మల సురేష్ పాల్గొన్నారు.



# పందుల బెడద నుంచి విముక్తి కల్పించేందుకు గ్రామసభ

## నంది వనపర్తి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ.శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామస్థుల పిర్యాదుల మేరకు పందుల బెడద నుంచి విముక్తి కల్పించేందుకు గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో గ్రామస్థులు మాట్లాడుతూ తక్షణమే పందుల బెడద నుంచి విముక్తి కల్పించేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంట ఉండి వారికి సహకరిస్తామని తెలియజేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామస్తులుందరూ మాకు రాజకీయాలకు అతీతంగా సహకరిస్తే ఈ పందుల బెడద సమస్యను స్వయంగా నేనే ముందుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పందుల బెడద సమస్యలు పరిష్కరించే విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి గ్రామస్తుల మద్దతు ఉంటుందని తెలిపి, ఈ గ్రామసభ నిర్వహించడం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్రే శ్రీశైలం, కంబాలపల్లి మల్లారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు కిషన్ నాయక్, ముచ్చర్ల యాదగిరి, కారోబార్ నూకం మహేందర్ , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలకు నోటుబుక్స్ పంపిణీ

మన సాక్షి గొంతుక /కరీంనగర్,ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 105మంది బాల బాలికలకు నోట్ బుక్స్, డ్రెస్, బ్యాగ్స్, పెన్స్,పెన్సిల్, స్కేల్, ఎరైజర్,పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగాలయోలా జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఫాదర్ అలెక్స్, సంస్థ ప్రతినిధి సిస్టర్ జనే మేరీ మాట్లాడుతూ పిల్లలు బాగా చదవాలి నైతిక విలువలతో , క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరలుగా గుర్తింపు పొందాలని ఇష్టతో కష్టపడి చదివి కలెక్టర్, డాక్టర్,ఇంజనీర్, పోలీస్, లాయర్, కావాలనే ఉద్దేశ్యంతో బాగా కస్టపడి ఇష్టంతో క్రమ శిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో హార్టికల్చర్ డివిజనల్ అధికారి రోహిత్,సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిసమేరీ, సంస్థ కో ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సంస్థ ప్రతినిధులు,మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూప, రమేష్, స్రవంతి,మౌనిక, సరిత, జమున, మరియు పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## మరోమారు మానవత్వం చాటుకున్న యువనాయకులు జెర్కోని రాజు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పహడ్ గ్రామానికి చెందిన జంగిలి అరుణ్ కుమార్, అకాల మరణం, తనని ఎంతో కలిచివేసిందని వారి కుటుంబాన్ని, పరమర్శించి, వారి పిల్లలకు చదువుల నిమిత్తం



30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారి, పై చదువులకు మునుముందు ఎలాంటి సహాయానికి వెనుకాడనని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి రాజ్ కుమార్, గ్రామ పెద్దలు నిట్టు వీరయ్య, జలందర్ గౌడ్, యువ నాయకులు నూకల అశోక్,శంకరయ్య, యాదయ్య, జంగిలి శివ కుమార్, జలందర్ నాయక్,చెనమోని శివ, కిషోర్, శ్రవణ్, సాయి, సన్నీ, నాని, అజేయ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ రఘునందన్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్ నగర్.మన సాక్షి గొంతుకకేశంపేట,రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాక్షి రిపోర్టర్ రఘునందన్ ను బుధవారం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పరామర్శించారు. ఆయన రఘునందన్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును కూడా తెలుసుకున్నారు. రఘునందన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్, కేశంపేట మండల పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున సాగర్ లొ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ లొ చాకలి ఐలమ్మ గారి వర్ధంతి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత రజాకార్ల భూస్వాముల గుండెల్లో గుబులు పుట్టించిన దీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు తంగిరాల సైదమ్మ షహారబాను తులసి సత్యమ్మ పూలమ్మ ఐద్వా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనం శంకుస్థాపన
## బొట్ల స్వామి భూదాత



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మ ఆదేశాల మేరకు ఎల్కలపల్లి గేటు గ్రామపంచాయతీ లో అంగన్వాడి భవనం, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న,భూదాత బొట్ల స్వామి,14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్, గ్రామపంచాయతీ అధ్యక్షుడు మానాల ప్రభాకర్, మాజీ వార్డు మెంబర్ ఆడెపు రాజేశం, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, పిట్టల రాజయ్య. మరియు ఏఈ కాంట్రాక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

## కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బహుజనుల శత్రువులు



షాద్ నగర్, సెప్టెంబర్ 10(మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం షాద్నగర్‌లోని సాయిరాజా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్, రాష్ట్ర కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ "కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బహుజనుల పట్ల శత్రువుల్లా వ్యవహరిస్తున్నాయి. ఆ పార్టీలను ఓడించటానికి బహుజనులు ఏకం కావాలి" అని పిలుపునిచ్చారు. బహుజనులపై అన్యాయం జరిగినప్పుడు అగ్రకుల పార్టీలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఎమ్మెల్యేలు నోరు మెదపరని, మనువాద పార్టీలు వారిని మౌనంగా ఉంచుతున్నాయని విమర్శించారు.తెలంగాణ కోసం బహుజనులు పోరాడితే అగ్రకులాలు లబ్ధిపొందారు. ప్రాజెక్టుల పేరుతో అగ్రకులాలు తమ పొలాలకు నీరు మళ్లించుకొని బహుజనులను మోసం చేశారు" అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆ ప్రభుత్వాన్ని గద్దె దించేది బీఎస్పీ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో బహుజన సమాజ్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి బహుజనులకు న్యాయం చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర సీనియర్ నాయకులు గుండెల ధర్మేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అనంత రాములు, కార్యదర్శి గ్యార మల్లేష్, కోశాధికారి గడ్డం జనార్ధన్, షాద్నగర్ నియోజకవర్గ నాయకులు గుండేటి నర్సింలు, అసెంబ్లీ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, కోశాధికారి మోజెస్, ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, చౌదర్‌గూడా మండల అధ్యక్షుడు ఆర్. చెన్నయ్య, కొందుర్గు మండల అధ్యక్షుడు తెలంగాణ రమేష్, అలాగే జిల్లా పరిధిలోని అసెంబ్లీ ఇన్‌చార్జులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన యాచారం బిజెపి నాయకులు





మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:బిజెపి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో నూతనంగా ఉపాధ్యక్షులు నియమించబడిన మాజి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గా నియమించబడిన తుళ్ళ వీరేందర్ గౌడ్ లను బిజెపి యాచారం మండల పార్టీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్,మాజీ సర్పంచ్ ఆంబోజి జగదీష్ యాదవ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్,బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప, మండల అధికార ప్రతినిధి సాటు మల్లేష్,ఓబీసీ మోర్చా, ఎస్సి మోర్చా అధ్యక్షులు పల్లపు నరేష్,గడ్డం దయాకర్ ,యువమోర్చ ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, నాయకులు విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంచారం సందీప్ రెడ్డి, జపాలా నర్సింహా, జపాలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాలను సాధన కోసం పనిచేయాలి

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వేగినాటి మంగతాయారు దొండేటి సుగుణములు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో విసునూరు దేశముఖ దొరలను ఎదిరించి బానిసత్వం నుంచి విముక్తి చేసిన యోధురాలని తెలంగాణ లో భూస్వాముల వ్యతిరేకంగా సాగిన మహోద్యమంలో ఉద్యమం కొనసాగించి వీరనారీగా గుర్తింపు పొంది ధరలను గడిగడలాడించిన మహాయోధురాలని వారు కొరియాడారు ఈ కార్యక్రమం లో బోడ రేణుక రావుల నాగలక్ష్మి ఉపేంద్ర శ్రీదేవి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పప్పుల ఉపేందర్ కొమ్ము నాగేశ్వరరావు రాజేషు బాబు తదితరులు పాల్గొన్నారు






## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

(మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్ ప్రతినిధి 10,సెప్టెంబర్)మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండలంలో గురుపూజోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. మండలంలోని వివిధ పాఠశాలల్లో నిష్ఠగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కేఎం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఏఎంఓ శ్రీ దుంకుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థులను సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కేఎం చంద్రకాంత్, ఉపాధ్యాయులు భారత భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దుతున్నారని, కానీ సిపిఎస్ విధానం వల్ల ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని, ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేఎం నారాయణ, మండలాన్ని విద్యాపరంగా ముందుకు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ రాజు నాయక్, ఎంఎన్ఓ సురేందర్ రెడ్డి, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం ఎండి సమీ, పి ఆర్ టి యు టీఎస్ అధ్యక్షుడు బీజం భీమ్ రెడ్డి, గీతా, మంజుల, ఎన్ వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## 69 వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీలు

(మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్ ప్రతినిధి 10 సెప్టెంబర్)మహమ్మదాబాద్: నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో (ఎస్.జి.ఎఫ్.) మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అండర్-17, అండర్-14 విభాగాల్లో బాలురు, బాలికల జట్ల వాలీబాల్ పోటీలు నిర్వహించారు. 20 జట్లుకు11జట్లు బాలికలు, 9 జుట్టు బాలురుపాల్గొని అద్భుత క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి.టోర్నమెంట్‌ను మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం. నారాయణ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఎంఈఓ రాజు నాయక్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంబికా ప్రారంభించారు. విజేతలకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్ ఎం. సురేందర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ పీడీ శ్రీనివాస్ రెడ్డి, నంచర్ల పీడీ అబ్దుల్లా హబీబ్ అహ్మద్ బహుమతులు అందజేశారు.



## అందుబాటులోకి వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 10 ( మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ఎస్ బి ఐ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ తేజవత్ చేతన్ కుమార్ నాయక్ తెలిపారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బుధవారం నుండి ప్రారంభమైన బ్యాంకు సేవలను మండల ప్రజానీకం అందరూ వినియోగించుకోవాలని బ్రాంచ్ మేనేజర్ తేజ నాయక్ కోరినారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను గ్రామస్థాయి నుంచి విస్తరింప చేయాలన్న సదుద్దేశంతో మండల కేంద్రం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ప్రారంభించిందని తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఉన్నటువంటి 40 గ్రామపంచాయతీలలోని ప్రజానికం ప్రతి ఒక్కరు కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎకౌంటు కలిగి ఉండాలని తద్వారా మీకు బ్యాంకు సేవలు సులభతరం అవుతాయని రైతులకు అన్ని రకాల రుణాలకు అందుబాటులో ఉంటుందని తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు మా సేవలను వినియోగించుకుంటారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి నుండి మెరుగైన సేవలు అందించుటకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ కాంగ్రెస్ జిల్లా నాయకులు మంత్రి కొప్పుల చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండ బాల కరుణాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మకొమ్మటి నాగేశ్వరరావు మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంచా నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నాగేష్ తాటికొండ కిరణ్ గుగ్గిళ్ళ అంబేద్కర్ షేక్ సైదున్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను కొమ్ము నాగేశ్వరరావు పప్పుల ఉపేందర్ దొండేటి నిర్మల్ రావు కొలిచలం వెంకటేశ్వర్లు ఆలేటి రాములు పచ్చిపాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు